RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 267 బుధవారం జూలై 23 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆగనంటున్న అక్రమ వసూళ్లు

# ఆ నాగార్జున సాగర్ ఆర్టిఏ చెక్పోస్ట్






**ప్రజా ప్రభుత్వంలో కూడా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో ఆగనంటున్న అక్రమ వసూళ్లు...?**

**విలేకరుల ఉనికిని పసికట్టడానికే ప్రయివేట్ సైన్యాన్ని నియమించుకున్న చెక్ పోస్ట్ సిబ్బంది ...?**

**విలేకరులు వెళ్లి వివరణ కోరాలి అన్న అధికారి కంటే ముందు ఆ ప్రయివేట్ సైన్యం ముందుగా ఉలిక్కి పడుతుంది మీరు ఎవరు ఎవరు అంటూ...?**

**నాగార్జున సాగర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో అక్రమ వసూళ్లలో ఎవరు వాటాలు ఎంత...? అక్రమాలకు ఎందుకు ఇంత బరితేగింపు...?**

**నల్లగొండ జిల్లాలో జాడలేని ఏసీబీ విజిలెన్స్ అధికారులు...?**

**ఇప్పటికైనా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారుల నిఘా పెట్టాలని పలువురు లారీ డ్రైవర్లు కోరుతున్నారు...**

స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం జులై 23: ప్రజా ప్రభుత్వంలో కూడా నాగార్జునసాగర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో ఆగనంటున్న అక్రమ వసూళు . నాగార్జునసాగర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ ఒకరోజు ఆదాయం మాటల్లో చెప్పాలంటే ఒక 100000 లక్ష రూపాయల నుండి 200000 రెండు లక్షల వరకు ఉంటుంది విలేకరుల ఉనికిని పసికట్టడానికే ప్రయివేట్ సైన్యాన్ని నియమించుకున్న ఆర్టీఏ చెక్ పోస్ట్ సిబ్బంది. విలేకరులు వెళ్లి వివరణ కోరాలి అన్న అధికారి కంటే ముందు ఆ ప్రయివేట్ సైన్యం ముందుగా ఉలిక్కి పడుతుంది . నాగార్జున సాగర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో వున్న ఆర్టిఏ సిబ్బంది మాత్రం వివరణ ఇవ్వరు కాక ఇవ్వరు. రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో అక్రమ వసూళ్లలో ఎవరు వాటాలు ఎంత...? నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమాలకు ఎందుకు ఇంత బరితేగింపు నల్లగొండ జిల్లాలో జాడలేని ఏసీబీ విజిలెన్స్ అధికారులు.. ఇప్పటికైనా నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారుల నిఘా పెట్టాలని



పలువురు లారీ డ్రైవర్లు కోరుతున్నారు... నాగార్జునసాగర్ చెక్ పోస్ట్ తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ కు బార్డర్ చెక్పోస్ట్ వాహనాలు దాటాలి అంటే అడలి పోతున్న లారీ డ్రైవర్లు కాసులు కొడితేనే అంత క్లియర్ లేదా తప్పని తిప్పలు వాహనదారులకి అంతే కాదు పలువురు అక్రమ ట్రాన్పోటర్ల దగ్గర నుండి నెల వారు మామూళ్లు కూడా అందుకుంటున్నట్లు విశ్వసనియా సమాచారం ఇంత ఉదంతం జరుగుతున్నా జాడలేని ఏసీబీ విజిలెన్స్




అధికారులు నాగార్జునసాగర్ లో ప్రజా ప్రభుత్వంలో పలు చోట్ల ఏసీబీ దాడులు జరుగుతున్నా యధాతద మేము మారం మాకు అన్నచందంగా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారుల తీరు సిగ్గు చేటుగా మారింది రవాణా శాఖలో అని పలువురు వాహన దారులు వాపోతున్నారు ఇది ఇలా ఉండగా సూయ్యిమంటే బూర నాదే అన్నట్లుగా నాగార్జునసాగర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో విలేకరి ఉనికి వినపడితే అక్రమ వసూళ్ల గురించి ఎం అయినా వారి పై అధికారులకి ఎం అయినా జడ కూడా చెప్పరు విలేకరులపై ఏంటి ఏంటి మీరు ఇక్కడ అంటూ గుర్రు...గుర్రు ఇప్పటికైనా నాగార్జున సాగర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ లో జరుగుతున్నా అక్రమ వసూళ్లపై ఏసీబీ విజిలెన్స్ నిఘా పెట్టవల్సిన అవసరం ఎంతైనా వుంది అని పలువురు వాహన దారులు కోరుకుంటున్నారు... అతి త్వరలో మీ ముందుకు మరో కథనం 2 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో)